Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 208 | Tuesday : 24.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :208 | గురువారం 24 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774



కోటి మంది మహిళలను

## కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- మంత్రి కోమటిరెడ్డి
- ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి..దాని విలువ 6680 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు.
- ఆర్టీసీ లో మహిళలకు బస్సులు కొనుగోలు చేసి యజమానులను చేసింది.
- ఆర్టీసీలో ఎవరు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు
- గతంలో ఆర్టీసీ నిర్వీర్యం అయి ప్రైవేట్ పరం అవుతుంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ లో మహా లక్ష్మి సంబరాలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. - మిగతా3లో


# విశాఖకు మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలు



- భవిష్యత్ పెట్టుబడులు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలి
- మౌలిక వసతులకు లోటు లేకుండా ప్రణాళికలు అమలు చేయాలి
- ఏపీలో రూ.16,466 కోట్లతో సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ సంస్థ డేటా సెంటర్‌ను ఏర్పాటు
- రెండో దశలో రూ.15వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా 400 మందికి ఉద్యోగావకాశాలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

విశాఖకు మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలు రాబోతున్నాయని, భవిష్యత్ పెట్టుబడులు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మౌలిక వసతులకు లోటు లేకుండా ప్రణాళికలు అమలు చేయాలని అన్నారు. ఇవాళ(బుధవారం) సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ భేటీ జరిగింది. ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 4 కంపెనీల ఏర్పాటుకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. ఈ కంపెనీల ద్వారా ఏపీలో 50వేలకు పైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఇక ఏపీలో రూ.16,466 కోట్లతో సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ సంస్థ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖపట్నంలో మొదటిదశలో ఆ సంస్థ రూ.1,466 కోట్ల - మిగతా3లో



## లోక్‌సభలో ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ

- సమాధానం ఇవ్వనున్న రాజ్‌నాథ్ సింగ్
- లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం 16 గంటల సమయం
- అటు రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ



## ట్రంప్ 25 సార్లు అన్నారు

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ
- "కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..?
- ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి..
- అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు

# కమిటీల్లో వారికే ప్రాధాన్యత



- అనుబంధ విభాగాలన్నీ ఫోకస్డ్‌గా ముందుకెళ్లాలి
- ఆర్గనైజేషన్ స్ట్రక్చర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాలి
- కమిటీల నియామకాలు పకడ్బందీగా చేయాలి
- ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వకూడదు
- కొన్ని విభాగాలు మరింత ఫోకస్‌గా పనిచేయాల్సిన అవసరం ఉంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. అనుబంధ విభాగాలన్నీ ఫోకస్డ్‌గా ముందుకెళ్లాలని.. ఆర్గనైజేషన్ స్ట్రక్చర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాలన్నారు. కమిటీల నియామకాలు పకడ్బందీగా చేయాలని.. ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వకూడదని ఆయన సూచించారు. అనుబంధ విభాగాలు గట్టిగా - మిగతా3లో

జూలై 25న లింగంపేట ఆత్మగౌరవ గర్జన..

## హాజరుకానున్న కేటీఆర్

**హైదరాబాద్**



అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత నాయకుడు, మాజీ ఎంపీపీ ముదాం సాయిలుపై పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా కామారెడ్డి జిల్లా లింగంపేటలో జూలై 25వ తేదీన ఆత్మగౌరవ గర్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీనికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు. ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో దళిత మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ముదాం సాయిలును పోలీసులు అవమానించారు. నిరసన తెలుపుతున్న సాయిలును దౌర్జన్యంగా ఈడ్చుకెళ్లి పోలీసులు వాహనం ఎక్కించారు. అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దళిత నాయకుడిపై దౌర్జన్యాన్ని అప్పట్లో అందరూ ఖండించారు. కాగా, తాజాగా సాయిలుకు మద్దతుగా లింగంపేటలో ఆత్మగౌరవ గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై సాయిలును సత్కరించారు.



## దాడి చేస్తే మరాఠీలో మాట్లాడేస్తారా?

- తమిళ అనుభవాన్ని చెప్పిన గవర్నర్
- 'ఎవరైనా అకస్మాత్తుగా వచ్చి, మరాఠీలో మాట్లాడమంటూ ఆ భాష రానివారిపై దాడి చేస్తే, వారు వెంటనే మరాఠీలో మాట్లాడగలుగుతానా?
- అలా చేస్తే అది మహారాష్ట్రకే హాని కలిగిస్తుంది'



## నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు అధికారం ఉంది.
- ఈ ఎన్నికలు 1952 నాటి ప్రెసిడెన్షియల్ అండ్ వైస్ ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్ యాక్ట్, 1974 నాటి ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించనున్నారు
- జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా నేపథ్యంలో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఎన్నికల షెడ్యూల్

# కమలంలో కల్లోలమేనా?



- భారతీయ జనతా పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి అనేది నిజం
- రాజకీయ కార్యశాల కోసం వారు తప్పనిసరి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారు
- కొన్ని మీడియా సంస్థలు ఈటెల రాజేందర్ వ్యాఖ్యల పట్ల సమయమనం పాటించగా.. ముఖ్యంగా గులాబీ అనుకూల మీడియా సంస్థలు మాత్రం మొహమాటం లేకుండా ఆ మాటలు అన్నది బండి సంజయ్ ని ఉద్దేశించే అని చెప్పేశాయి

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



## హాకింగ్స్ స్కూల్ విద్యార్థికి సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో స్టేట్ 3వ ర్యాంక్




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**
స్థానిక హాకింగ్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాయి చరణ్ సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ హఫీజ్ పేర్కొన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో విజేత సాయి చరణ్‌ను, అతని తల్లిదండ్రులను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ హఫీజ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నతనం నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, ఆ లక్ష్యాలను సాధించే దిశగా బాల్యం నుండే పునాదులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేయాలని, ఏ పనిని వాయిదా వేయకూడదని నిరంతరం లక్ష్యసాధనలో నిమగ్నులు కావాలని హితువు పలికారు. రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన సాయి చరణ్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. హాకింగ్స్ పాఠశాలలో బోధించే సీబీఎస్ఈ సిలబస్ వలన తమ కుమారుడు శిక్షణ లేకుండానే రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించడానికి తోడ్పడిందని, పాఠశాలలో ఉండే క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, పాఠశాల యాజమాన్య సభ్యుల సహకారం తమ కుమారుడు ఇవాళ విజేతగా నిలవడానికి కారణమయ్యాయని సాయి చరణ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ విజేతగా నిలిచిన సాయిచరణ్ ను ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ షబ్బీర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణాసింగ్ చౌహన్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## హస్తకళా ప్రాంగణాలు ఏర్పాటు చేయండి

### డా.జి.దశరధాచారి, రాష్ట్ర కార్యదర్శి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**
శ్రీకాళహస్తి భారతీయ సమాజంలో గొప్పస్థానాన్ని సొంతం చేసుకున్న హస్తకళలను ఆదరించి, వాటి అభివృద్ధికి దోహదం చేసేలా ప్రత్యేకంగా హస్తకళా ప్రాంగణాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి వారు వర్యులు అనగాని సత్యప్రసాద్ గారిని కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి విన్నవించారు. తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన సత్యప్రసాద్ కలిసి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దారు శిల్పాన్ని ఆయనకు బహూకరించి, హస్త కళాకారులు ముడిసరుకు సేకరణలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా ముడిసరుకు డిపోలను ప్రభుత్వమే ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని కోరారు. హస్త కళాకారులు వారి ఉత్పత్తులు విక్రయించుకునేలా దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ధర్మసత్రాలలో స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కామన్ ఫెసిలిటీ సెంటర్లు నెలకొల్పి కళాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన శిక్షణ, మార్కెటింగ్ మెళకువలను నేర్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. కొయ్యబొమ్మలు, టెర్రకోటా శిల్పాలు, కలంకారీ వస్త్రాలు, చేనేత వస్త్రాలను తయారు చేసే కళాకారుల జీవితానికి భరోసా ఇచ్చేలా అటు ఆరోగ్య భీమా మరియు జీవిత భీమా సౌకర్యాలు ప్రభుత్వమే కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.

## రెజెంగ్లా పవిత్ర కలిశాయాత్ర యాత్ర






**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్,జూలై 23:**
శ్రీకాళహస్తి అఖిలభారత యాదవసంఘం చేపట్టిన రెజెంగ్లా పవిత్ర కలశయాత్రను శ్రీకాళ హస్తిలో ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి ప్రారంభించారు. యాదవసంఘం ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించారు. యాదవ కులస్తులకు సంపూర్ణమద్దతు ఇస్తున్నామని, టిడిపి ఎల్లవేళలా యాదవులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా జరిగేకలశ యాత్రలో ఓబీసీలను చైతన్యంచేసి చట్ట సభల్లో ఓసీబీలకు రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యమని యాదవ సంఘం జాతీయనాయకులు సోముప్రకాష్ యాదవ్ ప్రకటించారు. అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రెజెంగ్లా పవిత్రకలిశాయాత్ర శ్రీకాళ హస్తి చేరుకుంది. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి యాత్రకు స్వాగతం పలికి ర్యాలీని ప్రారంభించారు. యాదవ సంఘం వర్ధిల్లాలి, ఓబీ సీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేసుధీర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి ఎల్లప్పుడు యాదవులకు అండగా నిలుస్తుందని, టిడిపి అధికారంలో ఉంటే యాదవులకు వివిధ పదవుల్లో అధికప్రాధాన్యత ఇస్తుందని గుర్తుచేశారు. అఖిల భారత యాదవ సంఘం జాతీయనాయకులు సోము ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ యాదవల్లో చైత న్యం తీసుకువచ్చి దేశవ్యాప్తంగా ఓబీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వే షన్లు సాధించడమే లక్ష్యంగాయాత్ర చేప ట్టినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణనను స్వాగతిస్తున్నామని, జనాభాదా మాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సోంప్ర కాష్ జాతీయ కార్యవర్గ అధ్యక్షులు దినేష్ యాదవ్ జాతీయకన్వీనర్, నాగమల్లేశ్వరి శ్రీకాళహస్తి యాదవ సంఘంనాయకులు కామేష్ యాదవ్,కృష్ణ యాదవ్, మునిరాజా యాదవ్ డాక్టర్ చంద్రశేఖర్ మునుస్వామి యాదవ్ నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం లింగామనాయుడు పల్లి, రౌతు సూరమల గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంనిర్వహించిన శ్రీకాళహస్తి శాసనసభ్య లు బొజ్జల సుధీర్ రెడ్డి. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లిప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. కూటమి ప్రభుత్వం వచ్చినతరువాత పరిశ్రమ ఏర్పాటులో మరింత వేగం పెరిగిందని రాబోయే రోజులలో మరిన్ని పరిశ్రమలను తొట్టంబేడు ప్రాంతానికి తీసుకుని వచ్చి నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ అద్వర్యంలో ఘనంగా వనమహొత్సవం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**
కుప్పం ఇంజనీరింగ్ కళాశాల– ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణములో బుధవారంరోజు ఘనంగా వనమహొత్సవం కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ నందు ముఖ్య అతిధులుగా డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్,సమీర్ భాషా,బీట్ ఆఫీసర్లు,సుధాకర్,మధు దేశవంత్ పాల్గొని విద్యార్థులతో కలసి కళాశాల ఆవరణములో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బి.ఎన్.సి విద్యా సంస్థల చైర్మన్ బి.సి. నాగరాజు మాట్లాడుతూ, నేటి పారిశ్రామికీకరణ యుగంలో, పర్యావరణం గురించి ఆలోచించడం చాలా ముఖ్యం, ఎందుకంటే కొన్ని దశాబ్దాలుగా చెట్లను విచక్షణారహితంగా నరికివేయడం వల్ల పర్యావరణం దిగజారిపోయిందని, దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలో వేగంగా మార్పులు కనిపిస్తున్నాయని, ప్రపంచంలో క్షీణిస్తున్న పర్యావరణ సమతుల్యత, పెరుగుతున్న కాలుష్యంతో పోరాడుతోందని, ఈ తీవ్రమైన సమస్యలను అధిగమించడానికి ఏకైక మార్గం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణాన్ని పచ్చగా మార్చడమే అని తెలిపారు. చెట్ల సంరక్షణపై ప్రజల్లో అవగాహన ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని దీని కోసం సరైన, సమర్థవంతమైన పరిష్కారాలు అవసరమని పేర్కొన్నారు.అదే సందర్భములో సంస్థ వైస్ చైర్మన్.ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమిస్తూ, పరిరక్షిస్తూ, ప్రకృతితో కలిసి జీవనం సాగిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని,విచక్షణ మరిచి మనిషి తన అవసరాలు తీర్చుకోవడమే లక్ష్యంగా సాగిస్తున్న కార్యకలాపాలు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.అకాల వర్షాలు, కరువు కాటకాలు, వరదలు, పలు జీవజాతుల అంతర్థానం, భూతాపం, సముద్ర మట్టాల పెరుగుదల, రుతువుల్లో అవాంఛనీయ మార్పులు వంటి ప్రతికూల పరిస్థితులు మానవాళిని ప్రమాదంలోకి నెడుతున్నాయని పేర్కొన్నారు. ఈ వైపరీత్యాలు ఇలాగే సాగితే మానవాళి మొత్తం వినాశనం దిశగా పయనించే రోజు ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాచరణకు తోడు, విద్యార్థులు కూడా పర్యావరణ పరిరక్షణకు పూనుకున్నప్పుడే ఆశించిన లక్ష్యాలు సాధ్యమవుతాయని అయన పేర్కొన్నారు. పచ్చదనం పెంపుదలకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒకరూ కలిసి రావాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమములో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సుధాకర్ బాబు, వైస్-ప్రిన్సిపాల్ డా ఎస్.బాస్కరన్, ఆర్.అండ్ డి. డైరెక్టర్ డా. జి.ఎన్. కోదండ రామయ్య, ఎన్.ఎస్.ఎస్. విభాగం కోఆర్డినేటర్లు జె .మాధవన్ మరియు ఎం.గంగాధరన్, డాక్టర్ సి.జి.శరవణ, విభాగాధిపతులు, పి.ఆర్.ఓ.ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు ,ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చరిత్రలో చిరస్థాయిగా కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి.

**రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు.**
**రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు రాక.**
**అమరావతి నిర్మాణం.**
**ప్రజలకు సౌకర్యవంతంగా 240 కి పైగా వాట్సాప్ సేవలు.**
**రికార్డు స్థాయిలో తల్లికి వందనం అమలు.**
**మాజీ శాసనమండలి సభ్యులు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు.**



**శాంతిపురం,దచిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**
కుప్పం నియోజకవర్గం కూటమిప్రభుత్వం సాధిస్తున్న విజయాలు చరిత్రలో చిరస్థా యిగా నిలిచిపోతాయని మాజీ శాసన మండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ గౌని వారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ల కృషి ఫలితంగా వేల కోట్ల పెట్టుబడులతో పలు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయన్నారు. వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదన్నారు. సకలసదు పాయాలతో ప్రజారాజధానిగా అమరావ తి నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ప్రత్యేకించి ప్రజల సౌకర్యార్థం 240కి పైగా సేవలను వాట్సాప్ ద్వారా ప్రజలకుచేరువ చేయడం జరిగిందన్నారు. తల్లికివందనం కార్యక్రమాన్ని రికార్డుస్థాయిలో అమలు చేయడం జరిగిందన్నారు. ఒక ఇంటిలో ఎంతమంది చదువుకుంటూ ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇవ్వ డం జరిగిందన్నారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇటీవల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ,అమరా వతి డిక్లరేషన్ను విడుదల చేశారన్నారు. 2030 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రో జన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలను ప్రకటిస్తూ డిక్లరేషన్ రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని మునిసిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది అన్నారు. కేటగిరి వన్ ఉద్యోగులకు 21,500 నుండి24,500 కు పెంచడం జరిగిందన్నారు. కెటగిరిటు ఉద్యోగులకు 18,500 నుండి 21,500 పెంచడం జరిగిం దన్నారు. కేటగిరి త్రీ ఉద్యోగులకు15000 నుండి 18,500కు పెంచడం జరిగిందన్నా రు. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుం టున్నారు అన్నారు. మహిళలకు ప్రభుత్వ రాయితీ వివరాలతో టికెట్లుజారీ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ఈ పథకం అమలుకు చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

## కుమారస్వామి వారికి చదివింపులు ఎక్కడ సమర్పించాలి

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**




శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన విజ్ఞానగిరిపై వెలసిఉన్న కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవములు ఆలయ అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 22వ తారీకు మంగళవారం రాత్రి కల్యాణోత్సవాన్ని జరిపారు. ఈ కళ్యాణోత్స వంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఈ కళ్యాణోత్సవమునకు విచ్చేసి న భక్తులు కళ్యాణోత్సవం జరిగిన వెంటనే దేవస్థానం వారు చదివింపులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వచ్చేది, భక్తులు వారి స్తోమతను బట్టి చదివింపులు ఇచ్చేవారు. ఈ చదివిం పులకు కొన్ని వేల రూపాయలు వచ్చేది కానీ ఈ సంవత్సరం పాత ఆచారాలను పక్కనపెట్టి చదివింపులకు ఇచ్చేందుకు భక్తులు ఎక్కడ ఇవ్వాలో అని అడుగుదా సిబ్బంది లేరని, ఆ డబ్బులు హుండీలో వేసేయమని జవాబు రావడం భక్తులు మనోభావాలు దెబ్బతీసాయి. భక్తులు వారి కానుకలను చదివించలేక తిరిగి అసంతృప్తిగా వెళ్లిపోయారు. సంబంధిత అధికారులు ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని, పాత ఆచారాలను, పాత సాంప్రదాయాలను మరిచిపోవద్దని హిందూ ధార్మిక మండలి డిమాండ్ చేయుచున్నది. గరికపాటి రమేష్ బాబు హిందూ ధార్మిక మండలి కన్వీనర్, జంబు గోళం లోకేష్ బాబు, కోనేటి విజయ్ కుమార్. హిందూ ధార్మిక మండలి సభ్యులు

## 70మామిడి చెట్లు నరికివేత...

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**



ఎస్ ఆర్ పురం మండలం యు.ఎం పురం గ్రామానికి అబ్బులయ్య 70 మామిడి చెట్లు నరికి వేసిన సంఘటన ఎస్ఆర్ పురం మండలంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు యూయంపురం దళితవాడ గ్రామానికి చెందిన అబ్బులయ్య సర్వే నెంబర్236/2లో సుమారు ఒకఎకరా పొలం ఉన్నది. ఆ పొలంలో మూడు నెలల క్రితం 70చెట్లను నాటి సాగు చేసుకుం టున్నారు. అయితే మంగళవారం రాత్రి అదే గ్రామానికి చెందిన సురేంద్ర అతని కుటుంబ సభ్యులు రాత్రి వేళలో మామిడి చెట్లను నరికి కాల్చివేశారని అబ్బులయ్య మనమడు హేమాద్రి ఎస్ఆర్ పురం మండల తాసిల్దార్ కు అలాగే ఎస్ఆర్ పురం ఎస్ఐకి ఫిర్యాదు చేశాడు, దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే కొంత మంది యు ఎం పురం గ్రామస్తులు పశువుల మేత భూమితో పాటు అటవీ భూములను కూడా దర్జాగా కబ్జా చేస్తున్నారు. కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపించారు.

## రాళ్ళబూదుగురులో సుపరిపాలనలో తొలి అడుగు

### మాజీ ఎమ్మెల్సీగౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని రాళ్ళబూదుగురులో బుధవారం సాయంత్రం సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పాల్గొ ని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడినసంవత్సర కాలంలో అర్హులైన ప్రతిలబ్ధిదారు లకు ప్రభుత్వ పథకాలను అందించిందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి,కూటమి ప్రభుత్వ హామీలను ప్రతి ఒక్క హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ వెంట స్థానిక తెలుగుదేశం నేతలు బియ్యం కుమార్ చలపతి ఎం ఆర్ నారాయణ బిఎస్ఎన్ఎల్ మురళి రాము సుల్తాన్ బిఎం సురేష్ రమేష్ అశోక్ ఆనంద్, స్థాని కులు పాల్గొన్నారు.

### హరిహర వీరమల్లు చిత్రం విడుదల సందర్భంగా

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**
శ్రీకాళహస్తి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం జూలై 24న విడుదల అవుతున్న సందర్భంగా శ్రీకాళహస్తిలో కొట్టేసాయి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రారంభమై నాలుగు వీధులు, పానగల్, ఏపీ సీడ్స్ వరకు సాగి పెళ్లి మండపం మీదగా బస్టాండ్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొట్టేసాయి మాట్లాడుతూ హరిహర వీరమల్లు చిత్రం చారిత్రాత్మకమైన చిత్రమని, ఈ చిత్రం చరిత్రను సృష్టించబోతుందని అన్నారు. అలాగే హరిహర వీరమల్లు చిత్రంలో చరిత్రలో మొగలుల పాలనలో జరిగిన ఆకృత్యాలు గురించి, హిందువులపై జరిగిన దాడులపై చిత్రం ఉంటుందని, పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత విడుదలవుతున్న మొదటి చిత్రం కావున పవన్ కళ్యాణ్ అభిమానులు జన సైనికులు ఈ చిత్రం కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని ఈ సినిమా బాక్స్ ఆఫీసు బద్దలు కొడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, పేటచంద్ర, పేట చిరంజీవి, పర్వతాల హరి, ఢిల్లీ బాబు, రాఘవ, బద్రి, శశి, మోహన్, మహేష్, లక్ష్మణ్, మణి, చందు, సురేష్, ప్రదీప్, రాజా సాయి తేజ హరికృష్ణ భాను ముని చంద్ర, మనోజ్, నవీన్, జన సైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## యానాదుల ఇళ్ల నిర్మాణానికి కృషి

### లక్ష్మణ రాజు (పతి రాజు)



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**
యానాదుల ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకుడు లక్ష్మణ రాజు (పతి రాజు) అన్నారు. మండలంలోని సెట్టి పేట పంచాయతీ ఎర్ర గంగానపల్లి సమీపంలోని యానాదులకు ఇళ్లను నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇక్కడి యానాదులకు ఇల్లు నిర్మిస్తామని వైసిపి నాయకుడు కాంట్రాక్టర్ అవతారమెత్తి నాసిరకంగా నిర్మాణం చేపట్టాడన్నారు. గోడలకే పరిమితం చేస్తూ అర్ధాంతరంగా నిలిపేశారని ఆయన అన్నారు. తాను యానాదులకు ఇల్లు నిర్మించి పూర్తి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వారి జిల్లా నిర్మాణాలకు భూమి పూజ చేశారు. దీంతో యానాదుల్లో ఆనందం వెల్లివిరిసింది. దశాబ్దాల తరబడి పూరి గుడిసెలో నివాసముంటున్న తమకు లక్ష్మణ రాజు (పతి రాజు) ఇళ్లను నిర్మించి ఇస్తున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ హరి రాయల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్ రాయల్ నాగరాజు రెడ్డి మంజునాథ్ స్థానిక యానాద కుటుంబాలు పాల్గొన్నాయి.

# విశాఖకు మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలు

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండో దశలో రూ.15వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇక, విశాఖ మధురవాడలో సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,500కోట్ల పెట్టుబడులు పెడుతుండగా.. 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండాడ (విశాఖ)లో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

దీంతో మొత్తంగా విశాఖలో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. మరోవైపు ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉందని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

ఇదిలా ఉండగా.. విజయవాడ నోవాటెల్‌లో ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ -2025 సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని సదస్సునుద్దేశించి సీఎం ప్రసంగించారు. ఈ సదస్సులో ఏపీ సీఎస్, మంత్రులు, వివిధదేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా, విజయవాడ నోవా టెల్ హొటల్ లో జరిగిన ఇన్వెస్టోపియా సదస్సుపై మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఏఐ అండ్ డేటా సెంటర్లపై జరిగిన చర్చలో పాల్గొన్నానని పేర్కొన్నారు. డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయంగా వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో ఉంటుందని లోకేష్ తెలిపారు. సౌత్ ఏషియాలోనే తొలి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏపీ రాజధాని అమరావతిలో



జనవరిలో ఆవిష్కృతం కాబోతోందన్నారు. ఇది యావత్ ఎకో సిస్టమ్ ను మార్చబోతుందని లోకేష్ వెల్లడించారు. విశాఖ పట్నం డేటా సిటీగా అభివృద్ధి చెందుతోందని చెప్పిన నారా లోకేష్.. అంతర్జాతీయంగా పలు ప్రఖ్యాత సంస్థలు విశాఖలో తమ డేటా సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయన్నారు. ఇప్పటివరకూ సంప్రదాయ విద్యావిధానం కొనసాగుతున్న నేపథ్యంలో ఏఐ వంటి అధునాతన సాంకేతికతకు ట్రాన్స్ ఫార్మేషన్ కష్టతరమైన పనేనని అయితే, అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో ఏఐ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రెన్యువబుల్ ఎనర్జీ, ఇన్ ఫ్రా, డిజిటల్ గవర్నెన్స్, ఏఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్ బిన్ తక్ ఆల్ మరితో చర్చించానని లోకేష్ తన సందేశంలో పేర్కొన్నారు.

# కమలంలో కల్లోలమేనా?

**హైదరాబాద్ :** దాపరికమేమీ లేదు. దాచినంత మాత్రాన దాగదు. భారతీయ జనతా పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి అనేది నిజం. అందులో కిషన్ రెడ్డి, బండి సంజయ్ మినహా మిగతా వారంతా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే.. ఇప్పుడు ఎంపీలుగా ఉన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, గోడం నగేష్, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ వంటి వారంతా ఇతర పార్టీలలో గతంలో పనిచేసినవారే. రాజకీయ కార్యశాల కోసం వారు తప్పనిసరి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారు ఈటెల రాజేందర్, బండి సంజయ్ మధ్య ఇటీవల మాటల తూటాలు బయటికి వచ్చాయి. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఏమన్నారో తెలియదు గాని.. ఈటల రాజేందర్ అన్న మాటలు మాత్రం మీడియాలో సంచలనంగా మారాయి. కొన్ని మీడియా సంస్థలు ఈటెల రాజేందర్ వ్యాఖ్యల పట్ల సమయమనం పాటించగా.. ముఖ్యంగా గులాబీ అనుకూల మీడియా సంస్థలు మాత్రం మొహమాటం లేకుండా ఆ మాటలు అన్నది బండి సంజయ్ ని ఉద్దేశించే అని చెప్పేశాయి. ఇద్దరి మధ్య ఏకంగా వార్ నడుస్తోందని.. 8 మంది పార్లమెంటు సభ్యులను తెలంగాణ నుంచి గెలిపించి పంపిస్తే.. చివరికి వారు చేస్తోంది ఇది అని రాసింది. ఇంత జరిగిన తర్వాత తెలంగాణ పార్టీ అధ్యక్షుడు ఒక సర్క్యులర్ జారీ చేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఎవరూ మాట్లాడవద్దని.. అధిష్టానం చూసుకుంటుందని స్పష్టం చేశారు. దీంతో ఆ యుద్ధానికి తాత్కాలిక ముగింపు మాత్రమే ఆయన ఇచ్చారు..ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేసిన తర్వాత కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఒక్క మాట కూడా మాట్లాడ లేదు. అతని అనుచరులు కూడా సైలెంట్ అయిపోయారు.. ఆ తర్వాత బోనాల వేడుకలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పాల్గొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి కూడా ఉన్నారు. ఇద్దరు కలిసి భోజనం కూడా చేశారు. ఒకానొక దశలో ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతున్నారని వార్తలు కూడా వచ్చాయి. దానిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఢిల్లీలో తెలంగాణ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు భేటీ అయ్యారు. వీరిలో డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, గోడం నగేష్, ధర్మపురి అరవింద్, విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న సికింద్రాబాద్ ఎంపీ, కరీంనగర్ ఎంపీ ఇందులో



కనిపిం చలేదు.. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వీరంతా కూడా ఢిల్లీలో ఉన్నారు.విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ విప్ గా కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రాంత పార్లమెంట్ సభ్యులకు ఢిల్లీలోని ఆయన తన అధికారిక గృహంలో విందు కూడా ఇచ్చారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కిషన్ రెడ్డి సౌమ్యుడు కాబట్టి.. ఆయన గురించి పెద్దగా ప్రస్తావన ఉండడం లేదు.. కానీ ఎటొచ్చీ బండి సంజయ్ గురించే చర్చ నడుస్తోంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కి మిగతా ఎంపీలకు మధ్య గ్యాప్ ఉందని.. అందువల్లే ఆయనను విశ్వేశ్వర్ రెడ్డి పిలవలేదని కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారం చేస్తున్నాయి. అంతేకాదు పార్టీలో ఎంపీలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కి అంతరం పెరిగిపోయిందని.. ఈటెల రాజేందర్ కు మిగతా ఎంపీల సపోర్టు ఉందని.. అందువల్లే ఈ ఫోటోలు బయటికి వచ్చాయని ప్రచారం నడుస్తోంది. అయితే దీనిపై భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా విభాగం స్పందించే లోగానే జరగాల్సిన ప్రచారం జరిగిపోయింది.. వివరణ ఇచ్చే లోగానే వ్యతిరేక ప్రచారం జోరందుకుంది. 8 మంది పార్లమెంట్ సభ్యులను గెలుచుకొని.. అసెంబ్లీ ఎన్నికల్లో పర్వాలేదు అనుకునే స్థాయిలో సీట్లు సాధించుకొని.. కొన్ని జిల్లాలలో పట్టు సాధిస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఇలా అంతర్గత లుకలుకలతో ఇబ్బంది పడడం.. సోషల్ మీడియాలో చర్చనీయాంశం కావడం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతోంది. మరి ఈ పరిణామాలకు రామచంద్రరావు ఎలా చెక్ పెడతారో చూడాల్సి ఉంది.

# కమిటీల్లో వారికే ప్రాధాన్యత

-మొదటిపేజీ తరువాయి

నిలబడినప్పుడే ఎన్నికల్లో ధీటుగా నిలబడతామన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పదాతి దళం సమర్థవంతంగా పని చేయాలని సజ్జల పిలుపునిచ్చారు.

కొన్ని విభాగాలు మరింత ఫోకస్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని.. రాష్ట్ర కార్యవర్గం బలంగా ఉన్నప్పుడు మనం బలంగా ప్రజల్లోకి పార్టీ ఇమేజ్ తీసుకెళ్ళగలుగుతామన్న సజ్జల.. ఫైనల్‌గా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి బాటలు వేయాలన్నారు. కమిటీల ఏర్పాటుపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని.. కమిటీలన్నీ పూర్తయితే 14 లక్షల నుంచి 18 లక్షల మంది సైన్యం సిద్ధమవుతారు" అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. "అనుబంధ విభాగాలు కమిటీల నియామకాలు త్వరితగతిన పూర్తిచేయాలి. పదవులు అలంకారప్రాయంగా కాకుండా పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాలి. పదవులు పొందిన వారంతా తగిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలి. నిర్ణీత కాల పరిమితిలో కమిటీలు పూర్తి చేయాలి. క్రియాశీలకంగా ఉండగలిగేవారికి కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వాలి. మనమంతా కలిసి పార్టీని బలోపేతం చేద్దాం. మరోసారి మన నాయకుడు జగన్‌ని సీఎం చేసుకుందాం" అని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

### ప్రజల తరుపున నిలబడదాం: ఆలూరు సాంబశివారెడ్డి

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. "అనుబంధ విభాగాలకు సంబంధించి అందరం కలిసి పనిచేద్దాం. మనమంతా కలిసి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెడదాం. నేను అందరితో సమన్వయం చేసుకుంటూ



ముందుకువెళతాను. మన అనుబంధ విభాగాలు 30 ఉన్నాయి. ఇవి అన్నీ కూడా స్థానికంగా ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఫోకస్ చేసి ప్రజల తరుపున నిలబడదాం. మన కార్యక్రమాలన్నీ కూడా ఎప్పటికప్పుడు మీడియాలో, సోషల్ మీడియాలో ప్రమోట్ చేసుకుని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళదాం. ..నెలకు ఒక కార్యక్రమం ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఏ విధంగా చేయాలనే దానిపై అందరం సమన్వయంతో ముందుకెళదాం. కమిటీల నియామకంపై ప్రధానంగా దృష్టిపెడదాం. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి అవ్వాలి. ఈ నెలాఖరికి ఎట్టి పరిస్థితుల్లో అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు నియమించుకోవాలి. ఆగష్టు నెలాఖరికల్లా గ్రామస్థాయి కమిటీలు కూడా పూర్తవ్వాలి. జగనన్నను మరోసారి సీఎం చేసుకునేందుకు మనమంతా గట్టిగా పనిచేద్దాం. ప్రజల తలరాతలు మారాలంటే, వారికి మంచి భవిష్యత్ అందాలంటే జగనన్న మరోసారి సీఎం అవ్వాలి" అని సాంబశివారెడ్డి పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై భాజపాది ద్వంద్వ వైఖరి

-మొదటిపేజీ తరువాయి

బిల్లుకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి.. ఇప్పుడు మరో మాట మాట్లాడుతున్నారు. ముస్లింల శాతాన్ని తీసివేయాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ అంటున్నారు. భాజపా పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయం ఉంటుందా? యూపీ, గుజరాత్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లను ఎందుకు తొలగించడం లేదు? ఆయా రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాకే భాజపా నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి.

### మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు

కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం.

### దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలి

10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోంది? ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నా. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోంది. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలి"అని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,ఆర్టీసీ ఎండీ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజున అసెంబ్లీ ఆవరణలో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి..దాని విలువ 6680 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకు పోతుంది. ఆర్టీసీ లో మహిళలకు బస్సులు కొనుగోలు చేసి యజమానులను చేసింది. వారి చేత పెట్రోల్ బంకులు పెట్టించడం జరిగింది. ఆర్టీసీలో ఎవరు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. గతంలో ఆర్టీసీ నిర్వీర్యం అయి ప్రైవేట్ పరం అవుతుందని అన్నారు..కానీ లాభాల్లోకి వచ్చేలా చేశాం. హ్యామ్ విధానంలో ప్రతి గ్రామం నుండి మండలానికి మండల నుండి జిల్లా కేంద్రానికి కొత్త డబుల్ రోడ్లు వచ్చే నెలలోనే ప్రారంభిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న మా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నామని అన్నారు.

## తెలంగాణకు భారీగా రైల్వే ప్రాజెక్టులు

**వరంగల్ :** ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు రవాణా రంగం కీలకం. అందులో రైల్వే కనెక్టివిటీ ఎంతో ప్రాముఖ్య మైన రవాణా సౌకర్యం. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా ముందుగు సాగుతోందనే చెప్పాలి. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా ప్రణాళికతో ముందుకు



సాగుతున్నాయి. అయితే, నిధుల కేటాయింపు సరిగా జరగడం లేదని, నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న రైల్వే లైన్లు, త్వరలో పూర్తి కానున్నవి, ప్రతిపాదన దశలో ఉన్నవి, సామర్థ్యం పెంచుతూ తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ రవాణా రంగ చిత్రపటాన్ని మార్చే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో రూ. 500 కోట్లతో నిర్మిస్తున్న అత్యాధునిక రైల్వే కోచ్‌ల తయారీ కర్మాగారం తెలంగాణలోని యువతకు ఉపాధి కల్పించే దిశగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కర్మాగారాన్ని ఇటీవల సందర్శించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మెగా అత్యాధునిక కర్మాగారంగా అభివర్ణించారు. దీనికి సంబంధించిన సివిల్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి పూర్తవుతాయని, ఉత్పత్తి 2026లో ప్రారంభమవుతుందని చెప్పారు. ఇందులో వందే భారత్ రైలు కోచ్‌లు, రైలు ఇంజన్లు, సరకు రవాణా వ్యాగన్లు ఉత్పత్తి చేస్తారు. భవిష్యత్తులో మెట్రో రైల్ కోచ్‌లు కూడా తయారు చేయవచ్చని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. రానున్న రోజుల్లో కాజీపేట రైల్వే కోచ్ కర్మాగారం స్థానిక యువతకు ఉపాధి కేంద్రంగా మారవచ్చు.భారతీయ రైల్వే వ్యవస్థలో వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ఓ విప్లవాత్మక మార్పుగా అభివర్ణించవచ్చు. ప్రయాణికుల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. ఈ రైళ్లలో ప్రయాణించడానికి ప్యాసెంజర్స్ చాలా ఇష్టపడుతున్నారు. వారి డిమాండ్ మేరకు రైల్వే శాఖ వందే భారత్ రైళ్ల సామర్థ్యాన్ని పెంచడానికి నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ రైలు 16 బోగీలతో నడిచేది. దీన్ని ఇప్పుడు 20 బోగీలకు పెంచారు. కాచిగూడ - యశ్వంత్ పూర్ (బెంగళూరు) వందే భారత్ రైలు 8 కోచ్‌లతో ప్రయాణించేది. దీన్ని ఇప్పుడు 16 కోచ్‌లకు పెంచారు. దీంతో పాటు, సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును ఏలూరు, సామర్లకోటలో స్టాపేజీలను మరో ఆరు నెలలపాటు పొడిగించే నిర్ణయం రైల్వే శాఖ తీసుకుంది. దీంతో ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇది ఎంతో ప్రయోజనకారి అవుతోంది. ప్రజల నుంచి వచ్చిన అనూహ్య స్పందన, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన డిమాండ్లు, ఈ స్టేషన్లలో గణనీయంగా పెరిగిన టికెట్ల ఆదాయం కారణంగా రైల్వే శాఖ ఈ రెండు స్టేషన్లలో అదనపు స్టాపేజీలను ఆరు నెలలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీని వల్ల ఏలూరు, సామర్లకోట నుంచి హైదరాబాద్ లేదా విశాఖపట్నం వెళ్లాలనుకునే ప్రయాణికులు నేరుగా వందే భారత్ రైలు ద్వారా తక్కువ సమయంలో గమ్య స్థానం చేరే అవకాశం ఉంది.తెలంగాణలో కొత్త రైల్వే సేవలను ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది. హైదరాబాద్ - జోధ్‌పూర్ మధ్య కొత్తగా రోజు వారీ రైలు సౌకర్యాన్ని జులై 19 వ తేదీన ప్రారంభించారు. ఈ రైలు సేవ కల్పించాలని చాలా కాలం నుంచి హైదరాబాద్‌లోని రాజస్థానీ కమ్యూనిటీ కోరుతోంది. దీంతో పాటు, ఘట్ కేసర్- యాదాద్రిగుట్ట ఎం.ఎం.టి.ఎస్. విస్తరణకు అడుగులు పడుతున్నాయి. 2016లో మంజూరయిన ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం వంద కోట్లు కేటాయించారు. ఇక కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనల విషయానికి వస్తే ఔటర్ రింగ్ రోడ్ రైల్ ముఖ్యమైన ప్రాజెక్టుగా చెప్పవచ్చు. తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్‌కు సమాంతరంగా 392 కిలోమీటర్ల ప్రతిపాదించిన ఈ రైల్వే ప్రాజెక్టుకు రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే కూడా మంజూరయింది. రూ. 12,408 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ ప్రాజెక్టు హైదరాబాద్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం విశేషం. ఇక హైదరాబాద్ - అమరావతి కొత్త రైలు మార్గంకు సంబంధించి భూసేకరణ పనులు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి గుంటూరు జిల్లాలోని నంబూరు వరకు ఈ మార్గాన్ని నిర్మిస్తారు. రూ. 2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. భూసేకరణ పనుల్లో కొంత జాప్యం ఉందన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భూమిని రైల్వే శాఖకు అప్పజెప్పగానే నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని రైల్వే శాఖ చెబుతోంది.

చిత్తూరు ఎక్స్ ప్రెస్
APTEL/2024/86143



## గ్రామంలో రోడ్డు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 23:**
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 9వ వార్డు మోడల్ కాలనీ పల్లేరు గాని మిట్ట గ్రామస్తులకు పోవు దారి యందు దంపింగ్ యార్డ్ సంబంధించిన మొత్తం వ్యర్ధ పదార్థాలన్నీ రోడ్డు మీదే వేయడం వలన గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని తెలిసిన వెంటనే అక్కడికక్కడే ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, కుప్పం మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, కమిషనర్‌కు తెలియజేసి సమస్యను పరిష్కారం చేయడం జరిగిందని టీడీపీ నేతలు పేర్కొన్నారు. త్వరలోనే గ్రామానికి రోడ్డు, వీధి దీపాలు ఏర్పాటు చేపడుతామని తెలియజేసిన నేతలు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కౌన్సిలర్ కస్తూరి వేలు, యూనిట్ ఇంచార్జ్ నబి, పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్, భూత్ ఇంచార్జ్ గని, కుప్పం మున్సిపల్ ఎస్టి అధ్యక్షులు నాగభూషణం, రైతు అధ్యక్షులు సోము తదితరులు పాల్గొన్నారు.

### జల జీవన్ మిషన్ పథకం ద్వారా
## నియోజకవర్గానికి త్రాగునీరు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**
అన్నమయ్యజిల్లా పీలేరుగండికోట రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి తాగునీరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో పీలేరు నియోజ కవర్గ మండలాల్లో తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నట్టు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చెప్పారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకోసం గండికోట రిజర్వాయర్ నుంచి పీలేరు, తంబళ్లపల్లె నియోజక వర్గాలకు 2000 కోట్ల నిధులతో పైపులైన్లు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు .గుట్టం కొండ కేంద్రంగా రైతుల దగ్గర పది ఎకరాలు భూమి సేకరించి పంపింగ్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తు న్నట్లు ఎమ్మెల్యే చెప్పారు అక్కడినుండి పైప్ లైన్ ద్వారా ఆరు మండలాలకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద
## 11 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### రెండు వాహనాలతో సహా నలుగురు నిందితులను పట్టుకున్న పోలీసులు



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**
సత్యవేడునియోజకవర్గం వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద బుధవారంతెల్లవారు జామున అక్రమంగా తర లిపోతున్న 11 ఎర్రచంద నం దుంగలను వరదయ్య పాలెం పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు. ఇందు కు సంబంధించి నలుగు రు నిందితులను అరెస్టు చేశారు. ఎస్సై మల్లికార్జున కథనం మేరకు వివరాలు. వరదయ్యపాలెం బస్టాండ్వద్ద ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో పోలీస్ బృందం బుధవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ నేపథంలో ముందుగా స్కార్పియో కారు వాటి వెనుక అశోక లైలాండ్ మినీ వ్యాన్ వచ్చింది. ఈ క్రమంలో పోలీసులు రెండువాహనాలను ఆపి తనిఖీ చేయగా మినీ వ్యాన్లో ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. దీంతో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వ్యాన్తో సహా ఎర్రచందనం దుంగలను పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు చేసిన నిందితులలో లంక వినోద్, కృష్ణ, పెంచలయ్య, అనిల్ ఉన్నట్టు ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ఎర్ర చందనం 200 కేజీలు ఉంటుందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచి నిందితులను రిమాండ్కు పంపించారు. కాగా ఈ కేసు దర్యాప్తు ముమ్మరం చేసి ఇంకా 6 మంది నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

## చంద్రబాబు నాయుడుతోనే సుపరిపాలన అసాధ్యం.
### ఎస్సీ సెల్ కార్యదర్శి నాగరాజ్

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్‌ప్రెస్,జూలై 23:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సుపరిపాలన సాధ్యం అని ఎస్సీ సెల్ కార్యదర్శి నాగరాజు అన్నారు. బుధవారం ఎస్ఆర్ పురం మండలం పెద్ద తయ్యూరు గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై గ్రామస్తులు నాటికి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఇంకేమైనా అభివృద్ధి పనులు కావాలా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని గ్రామస్తులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మధు గల్లా గ్రామస్తులు తులసిమని తదితరులు పాల్గొన్నారు.

### చక్రధర్ తండ్రి పార్తివదేహానికి
## నివాళులు అర్పించిన వైసిపి నాయకులు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**
మన సోదరుడు చక్రధర్ సిద్ధాంతి తండ్రి మృతికి సంతాపం తెలుపుతూ ఇవాళ గొడుగుచింత గ్రామానికి వెళ్లి చక్రధర్ తండ్రి పార్తివదేహానికి నివాళులు అర్పించడం జరిగింది. .ఆ భగవంతుడు చక్రధర్‌కి మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటూ డాక్టర్ కేవీ ప్రకాష్ వైఎస్ఆర్సిపి వైద్య విభాగ జీడీ నెల్లూరు నియోజకవర్గం అధ్యక్షులు, కొత్తపల్లి జాకబ్ ఆర్టిఐ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏకాంబరం, భాస్కర్ పొరకపల్లి. తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసన




**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**
అన్నమయ్య జిల్లా పీలేరు మాజీ శాసన సభ్యులు, చింతల రామచంద్రా రెడ్డి ఆధ్యవర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలుతో కలసి పీలేరు పట్టణ నడి బొడ్డున గల అంబేద్కర్ విగ్రహంనకు పూల మాల వేసి పెద్ద ఎత్తున శాంతి యుతంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ మిథున్ రెడ్డి మీద కూటమి ప్రభుత్వం నిరాధార కేసులు మోపి అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆరోపించారు. ఈ అక్రమ కేసులకు భయపడి ప్రసక్తే లేదని ధైర్యంగా ఎదుర్కొనేందుకు మా నాయకుడు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి ఎదుర్కొంటామని ఎంపీ మిథున్‌రెడ్డి కడిగిన ముత్యంలా నిరూపించుకొని ప్రజల్లోకి వస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్ రెడ్డి జడ్పీటిసి రత్నశేఖర్ రెడ్డి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి సర్పంచ్ హబీబ్ బాషా మధుసూదన్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి జైపాల్ రెడ్డి లోకనాథ్ రెడ్డి భువనేశ్వర్ రెడ్డి ఉదయ్ షాకీర్ కాలనీ చిన్న. అబిద్ తదితరులు పాల్గొన్నారు.

### కేపీ మిట్టలో షాదీ మహల్
## నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీవో



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మఠం పంచాయతీ పరిధిలోని ఎం.కెపురం గ్రామంలో షాదీ మహల్ నిర్మాణం అవసరమని మైనార్టీ ప్రజలు కోరినందున దీనిపై ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు బుధవారం కేపీ మిట్ట గ్రామంలోని ప్రజలతో కలిసి షాదీ మహల్ నిర్మాణ స్థలాన్ని ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ పరిశీలించారు అనంతరం దీనిపై అంచనా నివేదిక తయారు చేసి ఉన్నత అధికారులకు పంపనున్నట్లు ఎంపీడీవో తెలిపారు ఈ షాదీ మహల్ చుట్టుపక్కల గ్రామస్తులందరికీ ఉపయోగంగా ఉంటుందని కావున ఈ షాదిమహల్ ను ఆధునాతన పద్ధతిలో నిర్మాణంకు అంచనాలను సమర్పించాలని ఎంపీడీవోను ప్రజలు కోరారు అలాగే ఎగువ వీధికి తాగునీటి సమస్య ఉన్నందున నూతన బోరు మంజూరు చేయవలసిందిగా ఎంపీడీవోను కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళి, జైపాల్ ,నూరుల్లా, చాన్ బాషా, కార్యదర్శి సురేష్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**



శ్రీకాళహస్తి ప్రజా సాధికారిక ట్రస్ట్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం చిత్తూర్ వారి సహకారంతో శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిక గ్రామం నందు ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర చిత్తూర్ యూత్ కోఆర్డినేటర్ ప్రదీప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యువ సంఘాలను ఏర్పరిచి వారిద్వారా అది ఒక తల్లి పేరు మీదగా మొక్కలు నాటడం జరిగినది అలాగే ప్రతి ఇంటికి ఒక మొక్కను ఇచ్చి వారి తల్లి పేరు మీదగా ఆ మొక్కను పెంచవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర చిత్తూర్ యూత్ కోఆర్డినేటర్ శ్రీ ప్రదీప్,యువ సంఘం కార్యకర్తలు, ప్రజా సాధికారిక ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతకు మాజీ ఎమ్మెల్యే చింతల పరామర్శ



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**
అన్నమయ్యజిల్లా పీలేరు వైఎస్ ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్ అనారోగ్యానికి గురయ్యారు విషయంతెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రజల కోసం నిరం తరం శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్ రెడ్డి ఎంపీటీసీ రత్నశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి లోకనాథ్ రెడ్డి భువ నేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండపై టికెట్ల విక్రయాల్లో మోసంపై విచారణ



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 23:**
బోయకొండలో టికెట్ల వ్యవహారంలో సిబ్బంది చేతివాటం ప్రదర్శించడం పట్ల విచారణ చేపట్టారు. ఇటీవల కాలంలో బోయకొండపై పెద్ద భోగం టికెట్ల విషయంలో రూ 40 వేల వరకు అవినీతి జరిగిందని ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం పోలీసులకు ఫిర్యాదు చేశారు దీంతో ఎస్సై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది. బోయకొండకు చేరుకుని విచారణ చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## అంటువ్యాధులపై ఇంటింటికి అవగాహన



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**
మండల కేంద్రమైన చౌడేపల్లిలో గల మేదరదొడ్డి నందు అంటువ్యాధులపై ఇంటింటికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి గంగయ్య ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య సిబ్బంది, మేదరదొడ్డిలో ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఏదైనా అవస్థలు వస్తే వెంటనే ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు పొందాలన్నారు. అనంతరం అంటు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### మానవ అక్రమ రవాణాకి
## పాల్పడిన వారికి కఠిన చర్యలు తప్పవు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**
శ్రీకాళహస్తి ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జులై 30వ తారీఖును పురస్కరించుకుని జూలై 1వ నుండి 30 వ తారీకు వరకు ప్రతి రైల్వే స్టేషన్ లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని అనుసరించి ప్రగతి సంస్థ వారు యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్‌లోని భాగంగా బుధవారం శ్రీకాళహస్తి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ తో కలిసి శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ లో ఫ్లాట్ ఫార్మ్ పైన మరియు రైళ్ల లోప ల ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి పాంప్లెట్స్ పంచిపెట్టి మానవ అక్రమ రవాణా వల్ల కలిగేటువంటి నష్టాలు ,అక్రమ రవాణాకి పాల్పడుతున్న వారికి విధించబడే కఠిన మైన శిక్షలగురించి ప్రయాణికులకుఅవగాహన కల్పించాము. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మానవ అక్ర మరవాణా అనేది చాలా పెద్ద క్రైమ్, ఇది ఒక వ్యాపారంగా తయారైంది,అక్రమరవాణావల్ల ఎంతోమంది యువతీ, యువకులు వారి జీవితాలను కోల్పోతున్నారు. మానవ అక్రమ రవాణా చాలా రకాలుగా చేస్తున్నారు అందులో ముఖ్యంగా రైళ్లలో ఒక రాష్ట్రం నుండి ఇంకొక రాష్ట్రానికి ఏజెంట్ల ద్వారా వివిధరకాల పనులకోసం, ఇతర కార్యకలాపాలకోసం యువతి యువకులను తరలిస్తున్నారన్నారు. మానవ అక్రమ రవాణాకి పాల్పడుతున్న ప్రతి ఒక్కరికి చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవని ఆయన పేరుకున్నారు. రైళ్లలో ఎవరైనా పిల్లలను తీసుకుని వెళుతూ అనుమానాస్పదంగా కనిపిస్తే టోల్ ఫ్రీ నెంబర్స్ 1098 మరియు 1800 1027 222కు ఫోన్ చేసి సమాచారం అందించ వలసిందిగా కోరారు. రైలులో ప్రయాణిం చేటప్పుడు ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ సమాజంలో జరుగుతున్నటువంటి మానవ అక్రమ రవాణా అని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ మాబు సుభాని, స్టేషన్ మాస్టర్ ,రమేష్ కుమార్ పండిట్ ,ఏఎస్సై మునికృష్ణ, కానిస్టేబుల్ నారాయణ, ప్రగతి సంస్థ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షుడు చందమామల కోటయ్య, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 23:**



ఆడి కృత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీకాళహస్తిలో సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ మూర్తులు గజ వాహనంపై బయలుదేరి కుమారస్వామి ఆలయానికి చేరుకున్నాయి. ఆలయానికి దిగువ భాగంలో ఉన్న వినాయక మండపంలో ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి అర్చకులు, వేద పండితులు కల్యాణోత్సవం ప్రారంభించారు. కలశ ప్రతిష్ట, గణపతి పూజ, హెూమం తదితర కార్యక్రమాలు జరిగాయి. భక్తుల సమక్షంలో మాంగల్య ధారణ, పూల మాలలు మార్చుకోవడం తదితర కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకుడు నాగభూషణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143